


www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 28 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

సంస్కార హీనుడు అబద్దాలకోరు బండి సంజయ్

02

## సంజయ్ పార్టీ కోసం పని చేశాడు..
# ప్రజల కోసం ఏనాడు పని చేయలేదు

- గత ఎన్నికల్లో ఓడిన బండి మళ్లీ ఎంపీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాడు
- ఎంపీ పదవి ఏమైనా బండి సంజయ్‌కి పునరావాస కేంద్రమా
- వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరు
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

వివరాలు2లో




**కరీంనగర్,ఫిబ్రవరి 27(నినాదం న్యూస్ )**
కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిచి ఐదేళ్లు అవుతున్న కూడా బీజేపీ పార్టీ కోసమే పని చేశాడు తప్ప ఏనాడైనా బండి సంజయ్ ప్రజల కోసం పనిచేశాడా...ఎన్నికలు వస్తేనే బండి సంజయ్‌కి ప్రజలు గుర్తుకు వస్తారని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తి మళ్లీ ఎంపీ ఎన్నికలకు ఎందుకు వస్తున్నాడని బండి సంజయ్ కి ఎంపీ పదవి ఏమన్నా పునరావాస కేంద్రమా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వేములవాడ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు రూపాయలు కూడా నిధులు తీసుకురాలేదని పేర్కొన్నారు.వేములవాడ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

## అప్పుడు ఆ స్టేషన్ అంటేనే
# ప్రజలకు వణుకు..




- గేటు దాటగానే గయ్యుమాని అరుపు...
- ఎంతటి వారైనా ఆ స్టేషన్‌కు రావాల్సిందే..
- ఎటు చూసినా ఆయుధాలు లాఠీలు గ్రైనేడ్లు..

03

## పరకాలలో ఓడిసిఎంఎస్
# మిల్లు లూటీ..?

- సుమారు 20 లక్షల స్వాహా..?
- గుట్టు చప్పుడు కాకుండా సామాగ్రి తరలింపు...
- పరకాల సొసైటీ పాలకులపైనే స్థానికుల అనుమానం..?




**పరకాల ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** పరకాల పట్టణ కేంద్రంలోని ఓడిసిఎంఎస్ మిల్లులో ఉండబడిన కరెంటు మోటార్స్ ఇతర సామాగ్రి లూటీ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు 20 లక్షలకు పైగా సామాగ్రి గుట్టు చప్పుడు కాకుండా దొంగిలించబడడం జరిగిందని ఓడిసిఎంఎస్ అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా పరకాల లోని కొందరు పదవులలో ఉండి గుట్టు చప్పుడు కాకుండా మింగేందుకు స్వాహా చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే...





పరకాల పట్టణ కేంద్రంలోని జిల్లా ఓడిసిఎంఎస్ మిల్లు గత 50 ఏళ్ల క్రితం నుండి నడిచేది. గత కొద్ది సంవత్సరాలుగా మిల్లు మూలకు పడడంతో అందులో ఉన్న కరెంటు మోటార్స్ ఇతర సామాగ్రి గుట్టు చప్పుడు కాకుండా ఓడిసిఎంఎస్ డైరెక్టర్ మరియు అధికారుల సహకారంతో లూటీ చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు విరుద్ధంగా బహిరంగ టెండర్ వేయకుండా స్వాహా చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓడిసిఎంఎస్ మిల్లు లూటీపై జిల్లా డిసిఓ సంజీవరెడ్డినీ వివరణ కోరగా. ... పరకాల పట్టణ కేంద్రంలో ఉండబడిన ఓడిసిఎంఎస్ మిల్లులో సామాగ్రి లూటీ జరిగిన విషయం వాస్తవమే దీనిపై డీఎంవో కీరు నాయక్‌ను విచారణకు పంపించగా ఓడిసిఎంఎస్ మిల్లును పరిశీలించగా అందులో ఉండబడిన కరెంటు మోటార్స్ ఐరన్ చెక్కలు మాయమయ్యా యినట్లుగా ప్రాథమిక నివేదికను తయారు చేసుకొచ్చి ఇవ్వడం జరిగిందని దీనికి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని చట్టం ఎవరికి చుట్టం కాదు అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని వారు అన్నారు...

# 72.52 కోట్లతో మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

**ఆదాయానికి సమానంగా వ్యయం.**

**మంచి నీటి ఎద్దడిని నివారించడి.... కౌన్సిలర్లు**




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను 72.52 కోటతో మున్సిపల్ బడ్జెట్ సమావేశం ఆమోదం తెలిపింది. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆదాయ, వ్యయాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 72 కోట్ల 52 లక్షల 10 వేలతో ప్రవేశపెట్టి దానికి సమానంగా వ్యయాన్ని చూపించారు. పట్టణంలో సుమారు 22 వేల ఇండ్లు, 2147 వ్యాపార భవనాలు, 1588 మిశ్రమ భవనాలు ఉన్నాయని వీటి ద్వారా 9.33 కోట్లు ఆస్తి పన్ను వసూలు అవుతుందని తెలిపారు. నాన్ టాక్స్ రూపంలో 10.51 కోట్లు ఆదాయం వస్తుందని, డిపాజిట్ల ద్వారా 33 లక్షల రూపాయలు ఆదాయం సమకూరుతుందని మొత్తంగా 20.17 కోట్లు ఆదాయం వస్తున్నట్లు నివేదికలు చూపించారు. దానికి సమానంగా కూడా ఖర్చు అవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా జీతాల కోసం 9.62 కోట్లు, గ్రీనరీ నిర్వహణ కరెంటు, ఇతర చార్జీలు కింద 15.16 కోట్లు ఖర్చు అవుతుందని చూపారు. వీటితోపాటు అదనంగా ప్రతి ఏడాది 1.34 కోట్లు జనరల్ ఫండ్ ద్వారా ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు మున్సిపల్ చైర్మన్ తిరుమల గిరి భార్గవ్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ తెలిపారు. ఈ బడ్జెట్ ను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. కాగా ఈ సమావేశంలో రాబోయే వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని పలువురు కౌన్సిలర్లు సూచించారు. ఇప్పటికే మంచినీటి సమస్య ఎదురవుతుందని రాబోయే వేసవి కాలంలో ఆ సమస్య రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ఆయా వార్డులకు ప్రత్యేకంగా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. పట్టణంలో దోమలు బెడద తీవ్రంగా ఉందని, అన్ని వార్డుల్లో ప్రతిరోజు ఫాగింగ్ చేసి వాటిని నివారించాలని కోరారు. దోమల కారణంగా వ్యాధులు ప్రబులుతున్నాయని పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.మున్సి పల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సభ్యుల సూచన మేరకు వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని దీనికి రాజకీయలతీతంగా సహకరించాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు,ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నడికుడలో ఐదు కరెంటు మోటార్ల చోరీ



**పరకాల ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** నడికుడ గ్రామ శివారులో ఎస్సారెస్పీ కెనాల్ పక్కన ఐదు కరెంటు మోటార్లు చోరీకి గురి కావడం జరిగిందని రైతులు మంగళవారం పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితుల వివరాల ప్రకారం సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎస్సార్ ఎస్పీ కేనాలి పక్కన ఉన్న వ్యవసాయ భూమి వద్ద 5 కరెంటు మోటార్లు దొంగిలించడం జరిగిందని బాధితులు ఒజ్జల రజిత. మొర్రి ఓదెలు. అప్పం కుమారస్వామి. బిల్లకంటి ఉపేందర్. .మొర్రి సాంబయ్య. పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని పత్రిక ముఖంగా బాధితులు తెలపడంజరిగింది.

# సంస్కార హీనుడు అబద్దాలకోరు బండి సంజయ్

- చెప్పుకోవడానికి చేసింది ఏమీ లేక కాంగ్రెస్ నేతలపై విమర్శలా
- బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను పితృవాక్య పరిపాలకుడు రాముడు సైతం క్షమించడు
- బండి సంజయ్ మీ గ్రామంలోకి వస్తే తరిమికొట్టండి
- డా.కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరీంనగర్



**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్)** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన పాదయాత్రలో భాగంగా నిన్న కోహెడ మండలంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి డబ్బులు ఇచ్చారా, మరుగుదొడ్లు కట్టించారా, రేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చారా, అని అవివేకిగా మాట్లాడిన బండి సంజయ్ కుమార్ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని తెలుసుకోకపోవడం సిగ్గుచేటు.జాతీయ ఆహార భద్రత పథకం అమలు చేయడంతో పాటు గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి ఇస్తే వాటిని కొనసాగిస్తున్న నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని మాట్లాడడం పట్ల బండి సంజయ్ అబద్దాల కోరు అని చెప్పడానికి నిదర్శనం. పొన్నం ప్రభాకర్ ని, వారి తల్లిని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల తాను ఎంతటి సంస్కారహీనుడో అర్థమవుతుంది. అయోధ్య రామాలయం గురించి గానీ రాముడు అయోధ్యలో పుట్టిన విషయం గురించి గానీ పొన్నం ప్రభాకర్ లేదా ఇతర కాంగ్రెస్ నేతలు ఎవరు ఏనాడూ ప్రశ్నించలేదు అలాగే రామాలయ నిర్మాణం కోసం చందాలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఉన్నారన్న వాస్తవాలను బండి సంజయ్ ఆ పార్టీ నేతలు తెలుసుకోవాలి బండి సంజయ్ ప్రజలలో తన ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే అబద్దాలను అనవసరంగా పొన్నం ప్రభాకర్ కి ఆపాదించి తప్పు మీద తప్పు చేస్తున్నారు.కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ఎన్నికల సమయంలో యువతను వారి యొక్క పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి చీకటి ఒప్పందం మేరకే కేసీఆర్ తో విభేదాలు ఉన్నట్లుగా ప్రజల ముందు నటించి దొంగ దీక్ష చేపట్టి హైడ్రామా చేసి అరెస్టు అయిన బండి సంజయ్ త్వరలోనే కెసిఆర్ ను అరెస్టు చేస్తామని కెసిఆర్ కు కరీంనగర్ జైల్లో గదులు సిద్ధం చేశానని ప్రకటించి జారుకున్నారు తప్ప ఏనాడు తాను ప్రజా సమస్యల గురించి కొట్లాడింది లేదు. అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజలతో మమేకమై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొన్నటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుండి ప్రజా సమస్యలపై గొంతు ఎత్తి పోరాడి, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసి నేడు సుస్థిరమైన పరిపాలన అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే ఎంపీ బండి సంజయ్ మాత్రం పార్లమెంటు ఎన్నికల ముందు ప్రజల ముందుకు వచ్చి చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేక అసంబద్ధమైన సంస్కారహీనమైన మాటలు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు, ఈ విధమైన బండి సంజయ్ వైఖరిని జిల్లా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి అభివృద్ధి నిరోధకుడు సంస్కారహీనుడు దివాలా కోరు బండి సంజయ్ గ్రామాలకు వస్తే తరిమికొటాటలని, చెప్పుల దండలతో స్వాగతించాలని కాంగ్రెస్ శ్రేణులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాం.

# సంజయ్ పార్టీ కోసం పని చేశాడు.. ప్రజల కోసం ఏనాడు పని చేయలేదు

- గత న్నికల్లో ఓడిన బండి మళ్లీ ఎంపీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాడు
- ఎంపీ పదవి ఏమైనా బండి సంజయ్‌కి పునరావాస కేంద్రమా
- ఐదేళ్లలో కరీంనగర్ అభివృద్ధికి ఐదు రూపాయలైన తెచ్చాడా
- వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రాణహిత నదిలో 5000ల క్యూసెక్కుల నీటిని వృధాగా పోనిచ్చే వారు కాదు
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్




**కరీంనగర్,ఫిబ్రవరి 27(నినాదం న్యూస్ )** కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిచి ఐదేళ్లు అవుతున్న కూడా బీజేపీ పార్టీ కోసమే పని చేశాడు తప్ప ఏనాడైనా బండి సంజయ్ ప్రజల కోసం పనిచేశాడా...ఎన్నికలు వస్తేనే బండి సంజయ్‌కి ప్రజలు గుర్తుకు వస్తారని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తి మళ్లీ ఎంపీ ఎన్నికలకు ఎందుకు వస్తున్నాడని బండి సంజయ్ కి ఎంపీ పదవి ఏమన్నా పునరావాస కేంద్రమా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వేములవాడ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు రూపాయలు కూడా నిధులు తీసుకురాలేదని పేర్కొన్నారు.వేములవాడ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచి ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్‌లో తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్‌తో కలిసి గళమెత్తి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని అన్నారు.2006లో తెలంగాణ ఇస్తామని అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని, 2009లో మళ్ళీ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళితే 2014లో అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీనర్సింహారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, రవిందర్ గౌడ్, లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్ రెడ్డి, దేవయ్య, ఎల్లయ్య, రవి, సత్తిరెడ్డి, కమలాకర్, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎంపీపీలు చంద్రయ్య, రేవతి, లావణ్య, రమేష్, వజ్రవ్వ, మల్లేశం, జడ్పీటీసీలు రవి, భూమయ్య, మీణయ్య, ఆశవని, పీఏసీఎస్ చైర్మన్ లు కిషన్ రావు, కృష్ణదేవ రావ్ ,బండ నర్సయ్య, సెస్ డైరెక్టర్‌లు దేవరాజం, గంగారాం, హరిచరణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు అస్టేషన్ అంటేనే ప్రజలకు వణుకు

- గేటు దాటగానే గయ్యుమాని అరుపు
- ఎంతటి వారైనా ఆ స్టేషన్ కు రావాల్సిందే
- ఎటు చూసినా ఆయుధాలు లాఠీలు గ్రైనేడ్లు
- రాజకీయ నాయకులు సైతం లాటి దెబ్బలు తిన్న ప్రాంతం
- ఎందరో సామాన్య ప్రజలకు అది ఒక న్యాయాలయం !
- మామ...లు నన్నునిప్పుడు మరిచిపోయారు
- నన్ను వాడుకుంటే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అవుతా !




**ఆర్మూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ పుట్టగానే పుట్టిన రక్షక బట నిలయం ఆర్మూర్ చరిత్రలో అదొక మైలురాయి ఆర్మూర్ ఏర్పడగానే దాంతోపాటే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు.ఎన్నో సంవత్సరాలుగా ఆ పోలీస్ స్టేషన్ ప్రజల రక్షణ కోసం మే పనిచేసింది అక్కడ ఎన్నో సేవలు అందించిన ఆ ప్రాంతం ఆర్మూర్ పాత బస్టాండ్, తపాలా పోస్ట్ కార్యాలయం ప్రక్కన గల పోలీస్ స్టేషన్ ఆర్మూర్ ప్రాంతానికి చరిత్ర కలది అలాంటి పోలీస్ స్టేషన్ ఇప్పు డు ప్రస్తుతం పురాతన శిథిలవస్థకు చేరింది దానిని ఇప్పుడు పట్టించుకోవడం మర్చిపోయారేమో 'అని దిగులు చెందుతోంది ఒకప్పుడు ఆ స్టేషన్ అంటే నే ప్రజలకు వణుకు మొదలయ్యేది గేటు దగ్గర గా వచ్చిన భయంతో గేటును దాటలేకపోయేవారు.గేటు లోపల అడుగుపెట్టగానే గయ్యుమని పోలీస్ అరుపుతో సగంపాయింట్లో నే తడిచిపోయేది.న్యాయం కోసం వచ్చిన వారు సైతం భయంతో పనికి పోయేది ఇక, తప్పు చేసిన వారి సంగతి జైల్లో వేసి లాటి దెబ్బలు రుచి చూడ లసిందే, ఆ స్టేషన్ లో రాజకీయ నాయకులు సైతం లాటి దెబ్బలు తిన్న చరిత్ర ఆ స్టేషన్ కు ఉంది ఎటు చూసినా ఆయుధాలతో లాటీలతో నిండి ఉండేది. కంప్లైంట్ వస్తే ఎంతటి వారైనా ఆ స్టేషన్ గేటు దాటాల్సిందే. ఎందరో సామాన్య ప్రజలకు అది ఒక న్యాయాలయం. మామలు నన్ను ఇప్పుడు మరిచిపోయారు. అని దిగులు పడుతుంది ఆ స్టేషన్ కు ఉన్న చరిత్ర చాలా ఉంది అన్నలను సైతం పట్టుకొచ్చి జైల్లో బంధించిన చరిత్ర గలస్టేషన్ ఇప్పుడు గేట్లను మూసి ఉంచడంతో దిక్కులేని దీనావస్థలో చేరుకుంది ప్రస్తుతం ఆ పోలీస్ స్టేషన్ రూరల్ ప్రాంతానికి కేటాయించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రారంభించారు. రూరల్ కు సంబంధించిన సీఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆ స్టేషన్లో విధులు నిర్వహించాల్సి ఉంది కానీ బాల్కొండ ప్రాంతంలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించడంతో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అక్కడి నుండి నిధులను నిర్వహిస్తున్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, వేల్పూర్, నందిపేట్, ఈ మండలాలతో ఆర్మూర్ రూరల్ సర్కిల్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆ దినంలో పనిచేస్తుంది, ప్రస్తుతం ఆర్మూర్ లో ఉన్నటువంటి చరిత్ర గల పోలీస్ స్టేషన్ ఉడ్చేవారు. తుడిచేవారు. లేక శిథిలవస్తకు చేరుకొని కూలిపోయే పరిస్థితి ఉంది, ఆర్మూర్ మున్సిపాలిటీగా మారడంతో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా ఎక్కువయ్యాయి వేల సంఖ్యలో వాహనాలు ఆర్మూర్ నుండి రాకపోకలు కోన సాగిస్తున్నాయి, కనుక ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఆర్మూర్ మున్సిపాలిటీకి ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కేటాయించాలని ప్రజల కోరిక అది అయ్యేంతవరకు పాత బస్టాండ్ లో ఉన్న పోలీస్ స్టేషన్ ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గ వాడుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది ఆర్మూర్ డివిజన్ కు ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉండాల్సిందేనని స్థానికులు అంటున్నారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ అధికారులు ఆర్మూర్ ప్రాంతంలో చరిత్ర గల పోలీస్ స్టేషన్ ను మరమ్మతులు చేసి ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేటట్లు చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మార్చి 3,4 5 న జరిగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా విలీన బహిరంగ సభ

### మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామ గ్రామ న మోటార్ సైకిల్ ప్రదర్శన

**పాలేరు ఫిబ్రవరి 27(నినాదం న్యూస్)** తిర్మలయపాలెం మండలంలో తెట్టెలపాడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి కొండ మీది నరసయ్య బైక్ ర్యాలీ ని ఎర్ర జెండా ఊపి ప్రారంభించారు.అయన మాట్లాడుతూ, ఈ యూనిటీ మహాసభలు విప్లవకారుల ఐక్యతను కోరుతూ, మార్చి 3 ,4 ,5 తేదీలలో ఖమ్మంలో జరుగుతాయని ఈ ఆల్ ఇండియా మహాసభలకు దేశంలో 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, విప్లవకార్లంతా ఐక్యమై దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దించాల్సిన అవసరం ఉందని అన్నారు. విప్లకారుల ఐక్యత కోరుతూ ప్రజాపంథా మాసు లైన్ ఈ దేశానికి దిక్సూచిగా నెలకోనుందని అన్నారు.ఈ మోటార్ సైకిల్ ప్రదర్శన తెట్టెలపాడు. పిండిప్రోలు. చింతలపాలెం. బిసరాసపల్లి. రమణ తండా. తిరుమలాయపాలెం. కొక్కిరేణి. ఎర్రగడ్డ. గోపాలపురం. తిమ్మక్కపేట. తాళ్లచెరువు. బీరోలు. బంధం పల్లి. బచ్చోడు. బచ్చోడు తండా. రాజారం. పైనంపల్లి. కాకరవాయి. జుపెడ. హస్నాబాద్. సుబ్లేడు. దమ్మాయిగూడెం. కేశవపురం. తిప్పారెడ్డిగూడెం. రాకాసితండా తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు రేపాకుల శివలింగం. సోమనపల్లి వెంకటేశ్వర్లు. తిమ్మిడి హనుమంతరావు. ఎడ్లపల్లి నవీన్. ఆరేంపుల వెంకన్న. గొడుగు విజయ్. పులిగుజ్జు వెంకటస్వామి. కొత్తపల్లి వెంకట్ రెడ్డి. వెన్నబోయిన శ్రీనివాస్. పసలాది వెంకన్న. అరుణోదయ పాలేరు డివిజన్ కార్యదర్శి కత్తుల మల్లయ్య. పి వై ఎల్ నాయకులు ఉన్నవ్ నరేష్. పరిక పల్లి మధు. పి డి ఎస్ యు నాయకుడు శ్రీకాంత్. పి వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి కోసం మరోసారి బిజెపిని గెలిపించాలి



**అల్వాల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** దేశ అభివృద్ధి కోసం ఆలోచించి బిజెపి కి ఓటు వేసి అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉన్నదని అల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్వాల్ సర్కిల్ పంజాబీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ప్రజలు మరోసారి మోసపోయి బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వెయ్యొద్దని, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై ఉండి బిజెపి అభ్యర్థిని గెలిపించుకోవాలని మూకుమ్మడిగా అభిప్రాయ పడ్డారు. నాయకుల మధ్య బేధాలు లేకుండా చూసుకోవాలని, ఒక క్రోర్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని దానికి కావలసిన నాయకుల పేర్లు ఇవ్వాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గం మల్లికార్జున గౌడ్, శేఖర్ డివిజన్ల ప్రెసిడెంట్లు రవి కిరణ్ ,అజయ్ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, నిమ్మ కృష్ణారెడ్డి, బన్సీలాల్ లక్ష్మణ్, వినయ్, శంకర్, గోపి ,మాణిక్య రెడ్డి, అజిత్ సాయి, ఆనంద్, మహేందర్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున యాదవ్, రామ్ సింగ్ ,రాజు, నాగరాజు, మహిళా నాయకురాలు ప్రతిభ ,సుజాత, కరుణశ్రీ ,పద్మిని ,అరుణ , అనురాధ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరిన సంబోజి సునీల్.....



**చొప్పదండి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)** చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వేషన్ అయినందున తనకి అవకాశం కల్పించాలని స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే అయినటువంటి మేడిపల్లి సత్యంని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. స్థానికుడిని, పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని, పార్టీని నమ్ముకుని ఉన్నాను కాబట్టి తనకి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరడమైనది. అతని వెంట పలువురు నాయకులు , కార్యకర్తలు వెళ్లడం జరిగింది.

## భవిష్యత్తుకు బాటలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ఆర్మూర్, ఫిబ్రవరి 27( నినాదం న్యూస్):** ఆర్మూర్ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ హై స్కూల్ రాం మందిర్ పాఠశాల యందు రిజర్వ్ బ్యాంక్ సూచనల మేరకు నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ ఆర్మూర్ శాఖ వారు ఆర్థిక స్వాలంబన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. ఎన్ డిసిసి బ్యాంక్ ఆర్మూర్ బ్యాంక్ మేనేజర్. సందీప్ శర్మ, మాట్లాడుతూ హార్దిక స్వాలంబన పొందు సౌకర్యాల గురించి అనగా వ్యవసాయ రుణాలు, వ్యవసాయతర రుణాలు, గృహ రుణాలు, ఎస్ ఎస్ జి రుణాలు, డిపాజిట్ల సేకరణ వంటి బ్యాంకు సేవల గురించి వివరించారు. ఇట్టి వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి జె లోకేష్, రెండవ బహుమతి టీ నిఖిల్, మూడవ బహుమతి బి కళావతి, బి బాలాజీ, లకు అందజేశారు నగదు తో పాటు మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ఎల్ చలం, ఎన్ డి సి సి బి ఆర్మూర్ శాఖ మేనేజర్ సందీప్ శర్మ, ఫీల్డ్ ఆఫీసర్ గోవిందుల చంద్రమోహన్, ఉపాధ్యాయులు కే మనోహర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్టా స్పెల్ విజార్డ్ కాంపిటేషన్ లో తెలంగాణ స్టేట్ సెకండ్ టాపర్ గా ఏంపల్లి జోషిత



**ధర్మారం ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** మండలంలోని నంది మేడారం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఏం పల్లి జోషిత విద్యార్థిని హైదరాబాద్ లోని అనురాగ్ యునివర్సిటీ ఆడిటోరియంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ అధ్వర్యంలో నిర్వహించిన ఆంగ్ల భాష స్పెల్ విజార్డ్ రాత పరీక్షలో 46/50. రాపిడ్ రౌండ్ లో13/15. మొత్తం 59. మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం సాధించిన ఏంపల్లి జోషిత ను యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ డా. కె. నారాయణ రెడ్డి, అనురాగ్ యునివర్సిటీ డైరెక్టర్ డా.శ్రీనివాస్ రెడ్డి, డా.అనంతలక్ష్మి హెచ్ఓడి ఇంగ్లీష్ అనురాగ్ యూనివర్సిటీ , భారతి ఫౌండేషన్ చైర్మన్ ప్రణీత్ రెడ్డి, ఎల్టా ఫౌండర్ బి.కొమురయ్య, ఎల్టా స్టేట్ ఆర్గనైజర్ కే.సంపత్ కుమార్,ఎల్టా స్టేట్ కోఆర్డినేటర్ టీ. వెంకటేశ్వరరావు, పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు బి.రాజ్ కుమార్ ద్వితీయ బహుమతిని ప్రధానం చేసి అభినందించారు.

# పివీ వారసులకు ఘన సన్మానం

## పివికి భారతరత్న ప్రకటించడం హర్షనీయం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** భారత దేశాన్ని సరళీకృత విధానాల ద్వారా ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు కే దక్కుతుందని తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం అభిప్రాయపడింది. అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ రావు ఆధ్వర్యంలో మహోన్నత వ్యక్తి పి.వి.కి భారత రత్న పురస్కారం ప్రకటించినందున వంగరలో పి.వి.కుటుంబ సభ్యులకు సత్కార కార్యక్రమాలతో పాటు,నివాళి కార్యక్రమాలు ఆ సంస్థ ఏర్పాటు చేసింది. తెలంగాణ జిల్లాలనుండి హాజరయిన పి.వి.అభిమానుల ఉద్దేశించి పి.వి.సోదరుడు పి.వి.మనోహర్ రావు మాట్లాడుతూ పి.వి.కి మొదటినుంచి గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి ఎక్కువగా వుండేదని నాడు వంగరకు కావలసిన కరెంటు, ఆసుపత్రి విషయంలో ఆయన చొరవ మరువరానిదని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆయను భారతరత్న ప్రకటించడం ఎంతో ఆనందాని ఇచ్చిందని తెలిపారు. యంయల్సీ వాణీదేవి మాట్లాడుతూ పి.వి.దేశానికి సేవలను నేటితరం తెల్సుకునేందుకు వీలుగా పి.వి.పుట్టిన లక్నేపల్లి గ్రామంలో స్మారకాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వం ఆయన శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి గుర్తు చేశారు. పి.వి.గ్లోబల్ పౌండేషన్ చేర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పి.వి.కి భారతరత్న ప్రకటన వెలువడగానే వేలాదిమంది తమకు అభినందనలు



తెలిపారని,ఆయనకు నివాళి పేరిట వంగరలో ఒక కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ కరణం బ్రాహ్మణ సంఘం సభ్యులు కోరగానే తాను దానకి ఆమోదం తెలిపి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.నాన్న గారి పేర ఒక మ్యూజియం ఏర్పాటు చేసి దానిలో ఆయన వాడిన వస్తువులు భద్రపరచి రానున్న తరానకి వారి గురించి తెలియచేసే భాద్యతలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పి.వి.తో వున్న అనుబంధాని పి.వి.మనుమలు సుభాష్,రాఘవేంద్ర కాశ్యప్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు నరేంద్ర,కె.వి.ప్రదీప్, మణిగండ్ల సీతయ్య గుప్తా, బక్షి శ్రీధర్ రావు,బంధువులు మదన్ మోహన్,శరత్,వామన్ రావు,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు సహజం ఎస్ ఐ లింబాద్రి



**ఖానాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** ఘనంగా యువజన వారోత్సవాలు ముగింపు సభ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి. ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలు ముగింపు సభ ఏ అర్ ఎస్ డిగ్రీ కళాశాల లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎస్ ఐ లింబద్రి అర్ ఎస్ ఎస్ జిల్లా పర్యావరణ కార్యదర్శి పడాల ప్రభాకర్ పాల్గొన్నారు. ఎస్ ఐ లింబాద్రి మాట్లాడుతూ వివేకానంద,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా యువజన వారోత్సవాలు జనవరి మొదటి వారంలో నిర్వహించడం జరిగిందని, క్రికెట్,కబడ్డీ,వాలీబాల్, క్విజ్, ఖోఖో వ్యాసరచన పోటీలలో ఆడి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశ నుండే గెలుపోటములు అలవాటు చేసుకుని, గెలిచిన వారు మరింత ముందు వెళ్ళడానికి, ఓడిపోయిన వాళ్ళు గెలవడం కోసం ప్రయత్నం చేయాలని యువతలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకొని ఈ దేశం కోసం, దేశభక్తి కోసం అవసరమైతే యుద్ధమస్తే పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో విభాగ్ ఎస్ ఎఫ్ ఎస్ విభాగ్ కన్వీనర్ చంద్రగిరి శివ కుమార్, అర్ ఎస్ ఎస్ నగర ప్రచరక్ అరుణ్, జిల్లా ఎస్ ఎఫ్ డీ దుర్గ ప్రసాద్, లక్ష్మీకాంత్, సాయి ప్రణీత,బన్నీ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఏఎంసీ పదవికి అవకాశం కల్పించండి



**ఖానాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారి ఎస్సీ సామాజిక వర్గానికి వరించడంతో ఖానాపూర్ ఏ ఎం సీ పదవిపై ఆశావహుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. శనిగారపు కమలాకర్ ఎం అర్ పి ఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గా అనేక సామాజిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని మిలిటెంట్ ఉద్యమకారుడిగా జిల్లా వ్యాప్తంగా తన మార్క్ ని నిలబెట్టు కున్నారు. అయితే మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుత ఖానాపూర్ ఎం ఎల్ ఏ బొజ్జు పటేల్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కీలకంగా పనిచేశారు. ఏ ఎం సీ చైర్మన్ కూడా ఎస్సీ రావడంతో అవకాశం కల్పిస్తే బొజ్జు గారి నాయకత్వంలో ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి వైపుకి తీసుకెళ్తామని తెలియజేసారు. ఉద్యమ నేతగా అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## యంపి బండి సంజయ్ మీ వెర్రి చేష్టలు మానుకో

### జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న



**జమ్మికుంట ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** కరీంనగర్ యంపి బండి సంజయ్ సోమవారం చిగురుమామిడి మండలంలో జరిగిన ప్రజాహిత యాత్రలో రాష్ట్ర రావాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనం అని ఆయన అన్నారు. వ్యక్తి గత దూషణలతొ పాటు మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడటం బండి సంజయ్ వెర్రితనం అని కేవలం దేవుని పేరు చెప్పుకొని హిందువులను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకొంటున్నావని పేర్కొన్నారు.నీవు యంపి గా ఉండీ అబివృద్ది చేసింది ఏమీ లేదని నీవు మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు పడతాయనే భ్రమలో ఉన్నావని నీకు ఈసారి కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేదంటే ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామని అన్నారు.

## కాలనీ మౌలిక వసతులు కల్పించాలి



**అల్వాల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)** అల్వాల్ సర్కిల్ పరిధిలోనిసాయి రెడ్డి నగర్ కాలనీ నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్న తరుణంలో మర్యాదపూర్వకంగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం తమ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మౌలిక వసతులు కల్పించాలని ఆయన ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దిలీప్, సీనియర్ కాలనీవాసులు సహదేవుడు, విజయ్ ప్రతాపరెడ్డి ,జోగిరాజు పాల్గొన్నారు.

## చెరుకు గానుగ కు తుది గడువు మార్చి 5

**పాలేరు ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** నేలకొండపల్లి మండలం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులకు మధు కాన్ షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం 2023-2024 చెరుకు కి మార్చి 5 న ముగించుటకు తుది గడువు నిర్ణయించినారు.వెంటనే రైతు సోదరులు తమ తమ కమతములలోని చెఱకు నరికి మార్చి 5 లోపల ఫ్యాక్టరీకి సరఫరా చేయగలరని, నిర్ణీత సమయములో తమ కమతములోని మొత్తం చెఱకును సరఫరా చేయుటకు రైతు సోదరులు పూర్తి కృషి చేయగలరని మార్చి 5 తరువాత మిగిలిన చెఱకు కు ఫ్యాక్టరీ బాధ్యత వహించదని తెలిపారు. రైతు సోదరులు చెఱకు సకాలములో పూర్తి చేసుకొని ఫ్యాక్టరీ మేనేజ్ మెంట్ కి సహకరించలని కోరారు

## బి ఫారం అందించిన ఎం ఎల్ ఏ



**ఖానాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు బి ఫారం అందించిన గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు, ఖానాపూర్ చైర్మన్ కు రేపు జరగబోయే ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ బి ఫారం ఖానాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యంకు ఉట్నూర్ లోని క్యాంపు కార్యాలయంలో అందించారు. గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలో పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఖానాపూర్ మున్సిపాలిటీని ఖచ్చితంగా హస్తగతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా,నాయకులు కంటం రవి లు పాల్గొన్నారు.

## గోడౌన్లలో ఎరువుల నిల్వలా తనిఖీ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా మంగళవారం రోజు మండలంలోని వంగర రంగయ్యపల్లి ముస్తఫాపూర్ భీమదేవరపల్లి ముత్తారం గోడౌన్లలో ఉన్న యూరియా నిల్వలకు సంబంధించిన రికార్డులను తరిఖీ చేశారు. ఈపాస్ /ఫర్టిలైజరీ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం లో నమోదు చేసినట్టుగానే రికార్డుల నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో ముల్కనూర్ సొసైటీ కి సంబంధించిన గోడౌన్లు ఉండడం వలన ఈ ప్రాంత రైతులకు యూరియా తదితర ఎరువులకు సంబంధించి సమస్యలు రావడంలేదని ఆయన అన్నారు.

# జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ భూముల కబ్జాల విషయమై కలెక్టరుకు ఫిర్యాదు

### భయభ్రాంతులకు గురి చేస్తూ పరోక్ష దాడులకు దిగుతున్న భూకబ్జాదారులు - సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ

**జమ్మికుంట, ఫిబ్రవరి27(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప దేవాలయం దగ్గరలోని ప్రభుత్వ భూములు సర్వే నెం: 882,887,సర్వే నెం: 631, 629, 15వ వార్డు బిసి హస్టల్, ఆవాస విద్యాలయం,సర్వే నెం: 467 16వ వార్డు, ముస్లీం ఈద్గా,సర్వే నెం: 422, 431 కొత్తపల్లి, రామన్నపల్లి పరిధిలో సర్వే నెం: 92, 93, 368 ధర్మారం పరిధి లో అన్యాకాంత్రం, కబ్జాలకు సంబంధించిన విషయమై ఆధారాలతో సహ కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశామని సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలి అన్నారు..ఇందులో జమ్మికుంట వ్యాప్తంగా ప్రజా సంక్షేమం దృష్ట్యా గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.. కొందరు వ్యక్తులు వారికి ఉన్న రాజకీయ ప్రోద్బలంతో సదరు భూములను వెంచర్లు, అక్రమ నిర్మాణాల కోసమై ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తు స్థానిక రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారుల ప్రమేయంతో నిబంధనలకు విరుద్ధంగా సర్వే.నం. తారు మారు చేస్తూ తప్పుడు దృవపత్రములు, అనుమతులు మంజూరు చేయిస్తు విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడమే కాకుండా సరియైన లబ్ధిదారులకు కేటాయించబడిన నివేశన స్థలాలను సహితం ఆక్రమించుకొని ప్రశ్నించిన వారిపై తప్పుడు ఫిర్యాదులతో పాటు ప్రత్యక్ష, పరోక్ష దాడులకు దిగుతు ధానార్జనే ధ్యేయంగా రెచ్చిపోతున్న భూ కబ్జాదారులను నిలువరించే విధంగా కలెక్టర్ గారి పర్యవేక్షణలో జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేకమైన విచారణ కమిటిని ఏర్పాటు చేస్తు బాధ్యులపైన శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు..ఇట్టి విషయంపై కలెక్టర్ గారు హుజురాబాద్ ఆర్.డి.ఒ గారిని విచారణకు ఆదేశిస్తు నివేదికను అనుసరించి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో పాత సత్యం, మేడిపల్లి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.




# తహసీల్దార్ కార్యాలయ అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు



**జగిత్యాల, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులపై స.హ రక్షణ వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తిరునగరి శ్రీనివాస్ మంగళవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంత రావుకు ఫిర్యాదు చేశారు. బుగ్గారం గ్రామంలోని సర్వే నంబర్ 12 లో ఓ వ్యక్తి 4 గుంటల భూమి పట్టా మార్పిడి సాధాబైనామా ద్వారా చేసుకున్నాడని అందుకు సంబందించిన వివరాలు కోరుతూ ఆర్టిఐ ద్వారా దరఖాస్తు చేసుకోగా సమాచారం అందుబాటులో లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్ టి ఐ ద్వారా కోరిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న బుగ్గారం మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని తిరునగరి శ్రీనివాస్ ఫిర్యాదు లో కోరారు.

# మహిళల భద్రత, రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా

### మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670783 ద్వారా పిర్యాదు చేయవచ్చు




**జగిత్యాల, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు జ్యోతిబా పూలే స్కూల్ , కాలేజ్, లక్ష్మీపూర్ లో షీ టీం టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు, కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన కాని, వాట్సప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొదలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు వలీ బెగ్, శంకరయ్య , ఉమెన్ కానిస్టేబుల్ లు సౌజన్య , పూజిత, మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని డాక్యుమెంట్లు ఇచ్చిన ఆరు నెలలగా తిప్పుతున్నారు

### కేబుల్ ఆపరేటర్ కొలిచలం శ్రీనివాసరావు...



**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**డిజిటలేషన్ తర్వాత కేబుల్ ఆపరేటర్లు అనేక ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటు న్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయం అందకపోవడంతో వారి కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని, బ్యాంకు నుండి లోను కూడా మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కేబుల్ ఆపరేటర్ కొలిచలం శ్రీనివాసరావు పేర్కొన్నారు.అనంతగిరి మండల పరిధిలో ఖానాపురం గ్రామంలో అయిన విలేకరులతో మాట్లా డుతూ.. కేబుల్ టీవీకి సంబంధించి మెటీరియల్ కోసం అప్లై చేసుకోవడం జరిగింది. టెక్నాలజీ పరంగా కేబుల్ రంగాన్ని అభి వృద్ధి పరిచే విధంగా ఇంటింటికి నెట్టు టీవీ రెండు కలెక్షన్ ఇచ్చే విధంగా టెక్నాలజీ పరంగా ముందుకు వెళ్లామని పి ఎం ఈ జి పి కింద కొత్త సామాన్ల కోసం అనంతగిరి ఎస్ బి ఐ లో అప్లై చేయడం జరిగిందని అని తెలిపారు. ఎస్బిఐలో 10 సంవత్సరాల నుంచి కష్టమర్గా ఆయన ఆ బ్యాంకు లోనే లావాదేవీలు కొన సాగించేవాడినని, సబ్సిడీకి సంబంధించి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసి, సంబంధించి సాంక్షన్ లెటర్ కూడా పొందానిని తెలిపారు. అనంతగిరి బ్యాంకు వారు ఎంక్వయిరీ కూడా పూర్తి చేసి, ఫైల్ ను సూర్యాపేట ఆర్ ఎ సి సి లోన్ సెక్షన్ బ్రాంచ్ కి పంపించినట్లుగా తెలిపారు. బ్రాంచ్ వారు గత ఆరు నెలల నుంచి ఆ ఫైల్ ను పక్కన పెట్టి, కారణం అడిగితే కేబుల్ టీవీరంగాని లోను ఇవ్వ మని అంటున్నారు కేంద్ర ప్రభుత్వం కేబుల్ టీవీ రంగానికి సబ్సిడీ అవకాశం ఇచ్చింది అని చెబితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతు న్నారు ఇప్పటికైనా సూర్యాపేట మెయిన్ బ్రాంచ్ వారు తనకు లోన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

# నేటి నుండే ఇంటర్మీడియట్ పరీక్షలు

### - ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
### - ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్

**జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేటి నుండి పరీక్షలు మొదలవుతున్నాయని విద్యార్థిని, విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎన్ని రోజులు ఎంతో కష్టపడి చదువుకొని పరీక్షల సమయంలో అనవసరమైన ఆలోచనతో పరీక్షల పై టెన్షన్ పెట్టుకో వద్దని ప్రశాంతమైన వాతావరణంలో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు కొన్ని సూచనలు సలహాలు చేశారు. పరీక్ష ఉదయం 9 గంటలకు మొదలవుతుందని ఈనెల 28 నుండి మార్చి 14 వరకు ఉంటాయని పరీక్షా కేంద్రానికి విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందే అనగా 8:30 గంటలకు హాజరుకావాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని ఆయన తెలిపారు. జమ్మికుంటలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల అలాగే ప్రవంతి జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అంతేకాకుండా కాకతీయ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ విద్యార్థులకు ప్రత్యేక కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. సుమారు 800 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో పరీక్షలు రాయనున్నారని వారందరూ కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకుంటే ఎలాంటి సమస్య ఉండదని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనర్హులు అవుతారని కాబట్టి విద్యార్థిని విద్యార్థులు ఈ విషయం గమనించి ముందుగానే పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాని ముఖ్యంగా సెల్ఫోన్ స్మార్ట్ వాచ్ లాంటి పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాని వాటిని విద్యార్థులు తీసుకొని రాకూడదని ఆయన తెలిపారు.

# బండి సంజయ్ కి మతి భ్రమించింది

### - పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్

**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్ ):** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిన్న చిగురుమామిడి మండలంలో జరిగిన ప్రజాహిత యాత్రలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి తప్ప వ్యక్తిగత దూషణలతో పాటు మహిళ లోకాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం దురదృష్టకరం తక్షణమే మంత్రి కి క్షమాపణలు చెప్పనియెడల బండి ప్రజాహిత యాత్రను మేమంతా అడ్డుకుంటాం కేవలం దేవుని పేరుతో రాజకీయాలు చేసే నీకు ఓటమి ఖాయం అయిందని పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత దూషణలు చేస్తూ ప్రజాహితయాత్ర చేస్తున్నావ్ రాబోయే రోజుల్లో కరీంనగర్ ప్రజలు నిన్ను మళ్లీ కార్పొరేటర్ కి కూడా ఎన్నుకోరని సాక్షాత్తు బిజెపి నాయకులులేచర్చించుకుంటున్నారు. ఇంకోసారి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేస్తే నీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయం.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ నగర బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, సిటీ కాంగ్రెస్ నాయకులు వంగల విద్యాసాగర్,గంగుల దిలీప్, అక్బర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నీ సవాలును నేను స్వీకరిస్తున్న

### - రుద్ర సంతోష్ కుమార్ ఎఐసిసి ఓబిసి కోఆర్డినేటర్ వార్ రూమ్ కో చైర్మన్ తెలంగాణ

**కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రము కోసం పోరాడి తెచ్చిన బహుజన వర్గాల బిడ్డ పొన్నం ప్రభాకర్ అన్న గురించి మాట్లాడే స్థాయి నీది కాదు బండి సంజయ్ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో విరాజిల్లుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో, అత్యంత ప్రజలతో మమేక మౌతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ , అలాగే ఈ మధ్యే బిసి కుల గణన పై అసెంబ్లీలో తీర్మానం చేపించి, బిసిల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పొన్నం ప్రభాకర్ అన్న వారి గురించి మాట్లాడే స్థాయిగాని, సవాలు చేసేంత శక్తి కానీ నీది కాదు బండి సంజయ్.నీ సవాలుకు పొన్నం ప్రభాకర్ కాదు, నేను స్వీకరిస్తున్నా,మా అధిష్ఠానం గనుక ఆదేశిస్తే ఇస్తే, నిన్ను ఓడించి మా కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సత్తా చూపుతాం.గుర్తు పెట్టుకో అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ

**ఖానాపూర్, ఫిబ్రవరి (నినాదం న్యూస్):** ఖానాపూర్ మున్సిపాలిటీ లో రేపు అనగా 28 బుధవారం జరిగే మున్సిపల్ ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 1 వార్డు కౌన్సిలర్ కావలి సంతోష్, 3వవార్డు కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి-శంకర్, 5వ వార్డు కౌన్సిలర్ పరిమిలత-సురేష్‌లకు బిఆర్ఎస్ పార్టీ విప్ జారీ చేసింది. ఖానాపూర్ నియోజక`వర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సూచనల మేరకు ఈరోజు విప్ పత్రాలను నిర్మల్ జిల్లా కలెక్టర్‌కి అందజేశారు. పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు రాజగంగన్న మాట్లాడుతూ పార్టీ విప్ ధిక్కరించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలతో పాటు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచిన ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఇతర పార్టీ వైపు మొగ్గు చూపడం సిగ్గు చేటని నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలు చేసి ప్రజా కోర్టులో మళ్ళీ ఎన్నికై కొత్త ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టుకోవలని అన్నారు.

### నా కుమారుడు నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాలలో

## ఎక్కడ ఇచ్చినా పోటీ కి సిద్ధం

### శాసన మండలి చైర్మన్ గుత్తా



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్):** నా కుమారుడు నల్గొండ లేదా భువనగిరి నుండి ఎక్కడ ఇచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తన కుమారుడు అమిత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే విషయమై పార్టీ అధిష్ఠానం దే తుది నిర్ణయం అన్నారు. గత పదియేండ్లు అత్యధిక వర్షపాతం నమోదు అవ్వడం వలన ప్రాజెక్టులు , చెరువులు ,కుంటలు , జలకళ తో నిండు కుండల కనిపించాయి. పంటలు సంవృద్ధిగా పండినవి . కానీ ఇప్పుడు దురదృష్టవశాత్తు వర్షాలు లేవు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి . శ్రీశైలం ,నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీరులేకపోవడంతో ఆయకట్టు కింద క్రాఫ్ హాలిడేలు ప్రకటించారు. ప్రస్తుతానికి అన్నదాతలు బోర్ల కింద ,బావుల కింద వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భజలలు ఎండిపోయాయి. బావులు ఎండిపోయాయి. పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. కావున తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 నుండి 20 టీఎంసిల నీటిని తీసుకువచ్చి, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నాను . కనీసం ఒక్క తడికైనా నీటిని అందించాలని కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడాలి.పంటలను కాపాడాలి.మార్చి నెల తర్వాత తెలంగాణలో మంచి నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉంది. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో ఆల్ టైమ్ అత్యధిక రికార్డ్ స్థాయిలో ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకోవాలి.ఆ దిశగా చర్యలు చేపట్టాలి.బి ఆర్ యస్ పార్టీ అధిష్ఠానం ఎవరికీ పార్టీ టికెట్ ఇచ్చిన వారికి సహకరిస్తాం. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. సమన్వయంతో పని చేస్తే ఫలితాలు వస్తాయి. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు .

## దేశంలో 400 సీట్ల సాధనే లక్ష్యంగా బీజేపీ విజయ సంకల్ప యాత్ర

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి.**




**నల్గొండ బ్యూరో,ఫిబ్రవరి 27( నినాదం న్యూస్)** తెలంగాణ వ్యాప్తంగా కోటిమందినీ ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వం సాధించిన విజయాలు తెలియచేసి దేశం లో 400 సీట్ల సాధనే లక్ష్యంగా బీజేపీ విజయ సంకల్ప యాత్ర చేపట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి అన్నారు.మంగళవారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కృష్ణా విజయ సంకల్ప యాత్ర పేరుతో నిర్వహించే ఈ యాత్ర నల్లగొండ లోక్ సభ పరిధిలో ఈ నెల 28వ తేదీన నల్లగొండ జిల్లా డిండి లో ప్రవేశిస్తుందని అన్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో 3 రోజుల పాటు అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో కలుపుకొని మార్చి1న నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో సభ నిర్వహిస్తామన్నారు. ఈ యాత్రలో కేంద్ర, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు . ఈ యాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్రంలో 3వ సారి బీజేపీ అధికారం చేపట్టడం తమ లక్ష్యమని అన్నారు. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు, అభివృద్ధి విషయంలో చేస్తున్న ఆరోపణలకు బహిరంగ చర్చ కు రావాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో బిజెపి విజయసంకల్పయాత్ర ప్రముఖ్ పోతేపాక సాంబయ్య , జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి చారి , నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, మండల వెంకన్న, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొండ భవానిప్రసాద్, మీడియా ఇంచార్జ్ పెరిక మునికుమార్, పిన్నింటి నరేందర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఫకీర్ మోహన్ రెడ్డి, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు..

## నేటి నుంచి పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఇంటర్ పరీక్షలు...

### నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించం.. సీసీ కెమెరాల నిఘా..



**మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ.. సీసీ కెమెరాల నిఘాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులకు అనుమతించమని ఇంటర్ బోర్డు అధికారులు కఠినమైన నిబంధనలను అమలు చేస్తున్న విషయం విధితమే. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించమని పరీక్ష కేంద్రాల సిఎస్ లు పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలలో ఒక విద్యార్థికి బదులు మరో విద్యార్థి పరీక్ష రాసిన, ఎవరైనా పరీక్షల్లో "కాపీ" కొట్టిన అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంటర్ పరీక్షలలో మిర్యాలగూడ పట్టణం లో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డులో కేవిఎన్ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కె.ఎల్.ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులో గల శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెంట్ తో పాటు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయం వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

## రైతులకు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సు



**పరకాల ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) :** నడికూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ యందు రైతులకు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శన పై ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థినిలు రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంలో అంటే వేప ఆకు సారం,కొబ్బరి వెన్న పాలు, కొత్తిమీర గింజల సారం వెల్లుల్లి మిరప సారం,బొప్పాయి ఆకు సారం మొదలైనవి తెగులు నియంత్రణ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి.వేప సహజ క్రిమిసంహారక గుణాన్ని కలిగి ఉంటుందని కొబ్బరి,వెన్న, పాలు,మొక్కల పెరుగుదలను ప్రోత్సహించే సైటోకినిన్ హార్మోన్లను ప్రేరేపిస్తుందని కొత్తిమీర గింజల సారం క్రిమిసంహారక గుణాన్ని కలిగి ఉంటుంది.బొప్పాయి ఆకు సారం తెగుళ్లను తరిమికొట్టే నాణ్యత కోసం ఉపయోగిస్తారు.ఈ పద్దతులు సహజమైన పర్యావరణ అనుకూలమైన స్థిరమైనవి మొక్కల ఆరోగ్యం, పర్యావరణం రెండింటికీ సంభావ్య ప్రయోజనాలతో రసాయన పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా తరచుగా ఖర్చుతో కూడుకున్నవి అని తెగుళ్ళను నియంతించడానికి పాత రోజుల్లో అనుసరించే ఫోలో దే ఓల్డెన్ టెక్నాలజీని తెలియజేయడానికి మొదలైనవి వాటిపై వివరించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యార్థినీలు శ్రీలత,భవాని, శరణ్య,గాయత్రి,జోష్న,సింధు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 27 (నినాదం న్యూస్):** తెలంగాణ కుంభమేళా అయిన మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర ఈసారి చాలా వైఫల్యాలకు లోనయిందని, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారు.ఎవరికి వారే యమునా తీరే అయినట్టుగా కొంతమంది ఉన్నతాధికారులకు మేడారం జాతర పిక్నిక్ గా మారిందని, వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన భక్త జనానికి త్రాగు నీరు, రవాణా, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, అమ్మవార్ల దర్శనం చాలా కష్టమయ్యాయి. 2022 అప్పటి ప్రభుత్వం 75 కోట్లు మంజూరు చేయగా ఇప్పటి ప్రభుత్వం 110 కోట్లు మంజూరు చేసిన భక్తుల సౌకర్యాలు కల్పించకపోవడం వలన అమ్మ వార్లను దర్శించుకునే వారికి నానా కష్టాలు ఎదురయ్యాయి.లేవు లేవు అంటూనే వేల సంఖ్యలో విఐపి, వివిఐపి పాసులు ఇవ్వడం ద్వారా ఆటోలకు, జీపులకు పెట్టుకొని రావడం జరిగింది బస్సులలో వచ్చిన భక్తులకు గంటల తరబడి దర్శనానికి నిలబడి ఇబ్బందుల పాలయ్యారు, కొంతమందికి గాయాలయ్యాయి, కొంతమంది క్యూ లైన్ లో నిలబడలేక సొమ్మసిల్లి పడిపోవడం జరిగినదని, కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు వారి దగ్గర దూరపు బంధువులను అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేకంగా తీసుకుపోయి క్యూలైన్లో నిలబడ్డ భక్తులను చాలా ఇబ్బంది పాలు గురి చేయడం జరిగినది. జంపన్న వాగులో స్నానాలకు చాలా ఇబ్బంది ఏర్పడటం. బోరు బావుల వద్ద మంచినీటి సౌకర్యాలు లేక జనం ఎగబడి తొక్కిసలాట గురై కొంతమంది భక్తులకు దెబ్బలు కూడా తాకిన సందర్భాలు చాలా ఉన్నాయని, ఒక వాటర్ బాటిల్ 40 రూపాయల చొప్పున అమ్మడం దోచుకున్నోడికి, దోచుకున్నంత ఈ సంవత్సరం ఒక కోడి ధర 750 రూపాయల నుండి 800 రూపాయలకు పలకడం చాలా విడ్డూరమని,గుడుంబా ఏరులై పారి జాతర నుంచి వచ్చిన జనాలు ఆరోగ్యాలు దెబ్బతిని, ఆసుపత్రిలో ఇప్పటికి చికిత్సలు పొందుతున్నారని, ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసిన భక్తులు 14 గంటలు వేచి ఉండడం చాలా ఇబ్బందులకు గురయ్యారని, సీఎం రేవంత్ రెడ్డి వచ్చిపోయిన తరువాత యంత్రాంగం చేతులెత్తిచిన తర్వాత రోడ్డు ట్రాఫిక్ జామ్ అయి 12 గంటల పాటు నాన ఇబ్బందులకు గురైన భక్తులు జాతరలో తామే, అనుచందానంగా వ్యవహరించిన తీరు చాలా ఇబ్బంది కరం కొంతమంది భక్తులు సోషల్ మీడియాల ద్వారా వారి ఇబ్బందులను వాట్సాప్ గ్రూప్ లలో పెట్టడం, మేడారం జాతరలో అడ్మినిస్ట్రేషన్ ఫెయిల్ అయిందని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి.వచ్చే 2026 జాతరలో ఇలాంటి అవకతవకలు లోపాలు జరగకుండా వీటిపై ప్రభుత్వం స్పందించి ఎటువంటి లోపాలు జరగకుండా ఉండాలని, సర్వత్ర చర్చలు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవీందర్, భాజపా కార్యకర్తలు చిట్ల వేణు, రాము, సందీప్, కూరపాటి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.. - సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్



**రామగిరి ఫిబ్రవరి 27 నినాదం న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి శనివారం ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గానికి రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మార్చి 2న మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి పురస్కరించుకొని స్టేట్ ఫంక్షన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం పట్ల రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని శాసనసభ్యులుగా మూడుసార్లు గెలిచిన దుద్దిళ్ళ శ్రీపాద రావు స్పీకర్ గా పని చేశారు. కాటారం మండలం దన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాద రావు సర్పంచ్ గా, ఎల్ఎంబి బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు చెప్పటారు.1983 నుండి వరుసగా మూడు సార్లు మంథని ఎమ్మెల్యే గా గెలిచారు.1999 ఏప్రిల్ 13న మహాదేవపూర్ మండలం అన్నారం అడవుల్లో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాద రావు ను బుచ్చి పంతులు అని పిలిచేవారు. ఆయన మరణంనతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాద రావు జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మంథని నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ అవరణలో దుద్దిళ్ళ శ్రీపాద రావు విగ్రహం ఏర్పాటు చేయాలని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వనీ కోరడం జరిగింది.

# చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,దేశం గర్వించదగ్గ నేత చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కోలా గోపాల్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు,పేషెంట్లకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గర్భిణీలు,బాలింతలు ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.ట్రస్టు సభ్యులు అన్నదానం చేయడం పట్ల పలువురు సంతృప్తి వ్యక్తం చేస్తు,బాయిజమ్మ




సాయి సేవా ట్రస్ట్ కు,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు త్రవిద్య, శ్రవిద్య,త్రయాక్షర్,మేనేజర్ బొద్దున సతీష్,ఈగురపు భాస్కర్,వేల్పుల రాజేందర్,కాడపాక మహేందర్, ఇమ్మడి రాజయ్య,ఉయ్యాల సమ్మయ్య,సల్లూరి ప్రతాప్, కాగితపు సత్యనారాయణ,ఎస్ డి షాహిన్ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్లలో ఎరువుల నిల్వలా తనిఖీ



**భీమదేవరపల్లి, పిబ్రవరి 27 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా మంగళ వారం మండలంలోని వంగర రంగయ్యపల్లి ముస్తఫాపూర్ భీమదేవం పల్లి ముత్తారం గోడౌన్లలో ఉన్న యూరియా నిల్వలకు సంబంధించిన రికార్డులను తరిఖీ చేశారు. ఈపాస్ /ఫర్టిలైజరీ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం లో నమోదు చేసినట్టుగానే రికార్డుల నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో ముల్కనూర్ సొసైటీ కి సంబంధించిన గోడౌన్లు ఉండడం వలన ఈ ప్రాంత రైతులకు యూరియా తదితర ఎరువులకు సంబంధించి సమస్యలు రావడంలేదని ఆయన అన్నారు.

# ఎస్సైని సస్పెండ్ చేసిన సీపీకి మాజీ ఎమ్మెల్యే చల్లా కృతజ్ఞతలు



**పరకాల ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** ఈ నెల 25న ఆత్మకూరు మండలం అగ్రం పాడ్ జాతరలో సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను కుటుంబ సభ్యులు కొంతమంది బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్శనం చేసుకొని వస్తున్న క్రమంలో కొంత మంది నాయకులు జై తెలంగాణ నినాదం చేశారనే నెపంతో ఉద్దేశపూర్వ కంగా, అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం అక్రమ కేసులు బనాయించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి బిఆర్ఎస్ నాయకులను విచక్షణారహితంగా కొట్టిన ఆత్మకూర్ ఎసై దుర్గాప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.సిపి నిర్ణయంతో పరకాల నియో జకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఇట్టి కేసును మరింత లోతుగా దర్యాప్తు జరిపి ఇందులో భాగస్వాములైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సిపిని చల్లా ధర్మారెడ్డి కోరారు.సిపి నిర్ణయంతో రేపు అనగా 28న ఆత్మకూరు మండల కేంద్రం లో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సంఘట జరిగినప్పటి నుండి మాతోపాటు ఉంటూ మాకు మా కార్యకర్తలకు అండగా ఉన్న మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అకారణంగా కేసులు పెట్టి ప్రజలను,ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసే పోలిసు అధికారులకు సిపి నిర్ణయం ఒక గుణపాఠం లాంటిదని పేర్కొన్నారు.పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన పనిలేదని మీకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటాలని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.